ఎఫ్‌సీఐకి సకాలంలో ధాన్యం అందించాలి

- అదనపు కలెక్టర్ వెంక ట్శ్వేర్లు

పెబ్బేరు, నవంబర్ 17 : రైసుమిల్లుల నుంచి ఎఫ్‌సీఐకి సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఆదివారం ఆయన పెబ్బేరు లోని సప్త గిరి రైసుమిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. రంగా పురం పుష్కర ఘాట్ వద్ద నిర్వహిస్తున్న ధాన్యం కొను గోళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన ధాన్యాన్ని సత్వరమే ఇచ్చేందుకు రైసుమిల్లుల యజమానులు మిల్లింగ్ సమయాన్ని పెంచాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాల నుంచి లారీల్లో వస్తున్న ధాన్యాన్ని త్వరగా దించుకొనేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం కొను గోళ్లే విషయంలో రైతులకు ఇబ్బం దులు లేకుండా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు.

పెబ్బేరులో రైసుమిల్లును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

పాన్‌గల్, నవంబర్ 17 : మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం సీపీఎం నాయకులు భీమయ్య, రాము సందర్శించి కల్లాల్లోని ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కల్లాల్లో ఉన్న ధాన్యానికి తేమ, తాలు వంటి కారణాలతో కొనుగోలు చేయడానికి ఐకేపీ, సింగిల్‌విండో అధికారులు వెనుకంజ వేస్తున్నారని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ.2,300లతోపాటు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించినా క్షేత్రస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. కల్లాలో ధాన్యం అమ్ముడుపోక రైతులు పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపాధికన కొనుగోలు చేయాలని కోరారు. వరికొను గోలు కేంద్రాల్లో రైతులకు మంచినీటి సౌకర్యం, టెంట్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు కమలాకర్ పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో కార్తీక పూజలు

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 17 : ఐదో శక్తిపీఠ మైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవుదినం కావడం భక్తులు అధికసంఖ్యలో ఆలయాలకు చేరు కొని ముందుగా తుంగభద్రానదిలో పుణ్య స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలి గించి నదిలో వదిలారు. అలంపూర్ శైవ క్షేత్రంలో భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే జోగులాంబ అమ్మవారికి అర్చనలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

ఐజీ సుమతికి పితృవియోగం

- కలు గొట్లలో విషాద ఛాయాలు

తండ్రి మృతదేహం వద్ద రోధిస్తున్న ఐజీ సుమతి

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 17 : తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి ఇంట్లో ఆదివారం విషాదం నెల కొన్నది. ఆమె తండ్రి తిరుపతిరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో ఆదివారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. తిరుపతి రెడ్డి పార్థివదేహాన్ని స్వగ్రామ మైన ఉండవెల్లి మండలం కలు గొట్లి గ్రామానికి తీసుకొచ్చారు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించునున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో అప్పటి సీఎం కేసీఆర్ అలంపూర్ జోగులాంబ ఆలయ చైర్మన్‌గా తిరుపతిరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఆయన ఉమ్మడి మానవపాడు మండలంలో 20ఏండ్లపాటు సర్పంచ్‌గా ప్రజలకు సేవచేశారు. బీఆర్ఎస్ పార్టీ ఓ గొప్ప సీనియర్ నాయకుడు కొల్పోవడం చాలా బాధాకరంగా ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, గ్రామస్తులు తిరుపతి రెడ్డి పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు.

తన తండ్రి మంచి వ్యక్తి..

తన తండ్రి ఒక మంచి వ్యక్తి, ఆడపిల్లలు చదువు కోవాలని అందరినీ ప్రోత్సహించే వారని, అ రోజుల్లో గ్రామాల్లో పాఠశాలలు లేక పోవడంతో తమను సైకిల్‌పై కర్నూల్‌కు తీసువెళ్లి చదివించేవారని తన తండ్రి పార్థివ దేహాన్ని పట్టు కొని తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి కన్నీరు మున్నీరయ్యారు. తిరుపతి రెడ్డికి మొత్తం సంతానం ఐదుగురు కాగా నలుగురు అమ్మాయిలు, కొడుకు ఉన్నాడు.

తిరుపతిరెడ్డి (ఫైల్)

అదుపు తప్పి లారీబోల్తా

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 17 : జాతీయ రహదారిపై లారీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటన ఆదివారం చోటుచే సుకున్నది. ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తా సమీపంలో రాజస్తాన్ నుంచి నంద్యాలకు ఎలక్ట్రికల్ వైర్ లోడుతో వెళ్తున్న లారీ 44వ జాతీయ రహదారిపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్తర్ బాషాకు ఎలాంటి గాయాలు కాలేదని, లారీ బోల్తా పడటంతో నష్టం వాటిల్లిందని డ్రైవర్ తెలిపాడు. ట్రాఫిక్ అంతరాయం కావడంతో హైవే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని లారీని పక్కకు తొలగించారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న గద్వాల కలెక్టర్ సంతోష్

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

సజావుగా గ్రూప్-3 పరీక్ష

- జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో మొదటి రోజు ప్రశాంతం
- కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీలు
- 4,612 మంది అభ్యర్థులు హాజరు

వనపర్తి టౌన్, నవంబర్ 17 : వనపర్తి జిల్లావ్యాప్తంగా ఆదివారం గ్రూప్-3 పరీక్షలు సజావుగా సాగినట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఆదివారం జిల్లాలోని అనూస్ హైస్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, నర్సింగాయపల్లిలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి సందర్శించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రూప్-3 పరీక్ష కోసం జిల్లాలో మొత్తం 31 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్ష కోసం 8,312 మంది అభ్యర్థులు హాజరు కాల్సి ఉండగా, 4,612 మంది హాజరు కాగా, 3,700 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన పేపర్-2 పరీక్షకు 4,611 మంది హాజరుకాగా, 3,701 మంది గైర్హాజరైనట్లు పరీక్ష రీజనల్ కో-ఆర్డినేటర్ రామ్‌నరేశ్ తెలిపారు.

కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ..

జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, రాజపేట గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల, కొత్తకోటలో నివేదిత జూనియర్ కళాశాల, బెస్ట్ గ్రామర్ హైస్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బంది తగిన సూచనలు చేశారు. పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్‌కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నరేశ్, సీఐ రాంబాబు తదితరులు ఉన్నారు.

పరీక్షకు ఆలస్యమవుతుండడంతో పరుగులు పెడుతున్న అభ్యర్థులు

గ్రూప్-3 పరీక్షకు 4,789 మందిహాజరు

గద్వాల, నవంబర్ 17 : గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎం డిగ్రీ, పీజీ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలను ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. మొదటి రోజు 25 పరీక్షా కేంద్రాల్లో 8,570 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 4,789 మంది అభ్యర్థులు (55.88 శాతం) హాజరు కాగా, 3,781 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం పేపర్-2 హిస్టరీ, పొలిటికల్ సైన్స్ పరీక్షకు 8,570 మంది అభ్యర్థులకు 4,785 మంది (55.83శాతం) హాజరయ్యారని తెలిపారు.

ఆలస్యమై వెనుదిరిగిన అభ్యర్థులు

గద్వాల టౌన్, నవంబర్ 17 : గ్రూప్ -3 పరీక్షలకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులు నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది. ఉదయం 9:30గంటల్లోగా, మధ్యాహ్నం 2:30గంటల్లోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు ఆదేశాలు జారీ చేయగా, ఎంఎల్‌డీ కళాశాలలో ఆలస్యంగా వచ్చిన ఆరుమందికి అనుమతి లభించలేదు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద సరైన వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అభ్యర్థులు ఆరోపించారు.

ఆల్ ది బెస్ట్ మమ్మీ..

తల్లి పరీక్షకు వెళ్లడంతో చిన్నారి ఆలనా పాలనా చూస్తున్న కుటుంబీకుడు

సమయం లేదు మిత్రమా..

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

సాధించిన పతకాలతో విద్యార్థులు దేవాన్స్, గణేశ్

గోపాల్‌పేట, నవంబర్ 17 : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని క్రీడా మైదానంలో ఆదివారం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గోపాల్‌పేట, ఏదుట్ల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. అండర్-10 విభాగంలో గోపాల్‌పేటకు చెందిన కె.దేవాన్స్ ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించగా, అండర్-17 విభాగంలో ఏదుట్లకు చెందిన ఎల్. గణేశ్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ సురేందర్ తెలిపారు.

ఓపెన్ కబడ్డీ టోర్నీ ప్రారంభం

ధరూరు, నవంబర్ 17 : మండలంలోని చిన్న చింతపల్లి లో ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్‌ను జెడ్పీ మాజీ చైర్పర్సన్ సరితమ్మ ఆదివారం ప్రారంభించారు. కోరు కొండయ్య స్వామి ఉత్సవాల సందర్భంగా ఈ క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్, నవంబర్ 17 : మండలంలోని కిష్టాపూర్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కిశోర్‌నాయక్ (28) ఆదివారం హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటయ్య నాయుడు, గోపాల్‌రెడ్డి, చంద్రు నాయక్, నవీన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

అయిజ, నవంబర్ 17 : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కొనసాగుతున్నది. ఆదివారం అయిజ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో ఫార్మెట్‌లో అంశాలను పూర్తిగా నమోదు చేయాలని అధికారులు సూచించారు. ఫార్మెట్‌లోని అంశాలపై ప్రజలను చైతన్యం చేసి సమగ్ర వివరాలను నమోదు చేయాలన్నారు. తప్పులకు తావులేకుండా సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

మద్దకల్ మండలంలో..

మద్దకల్, నవంబర్ 17 ; మండలంలోని ఎల్కూరు, పాల్వాయి, చిప్పదొడ్డి, నీలిపల్లి గ్రామాల్లో ఆదివారం కుటుంబ సమగ్ర సర్వేను ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి పరిశీలించి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు.

ధరూరు మండలంలో..

ధరూరు, నవంబర్ 17 : మండలంలో ఇంటింటి సర్వే కొనసాగుతున్నది. ఎన్యుమరేటర్లు ఆదివారం ఇంటింటికీ తిరిగి సమగ్రంగా వివరాలు సేకరించారు.

భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ

పెబ్బేరులో పూజలు చేస్తున్న మాలధారులు

పెబ్బేరు, నవంబర్ 17 : పెబ్బేరు పట్టణంలో ఆదివారం మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మాస్టర్ మైండ్ స్కూల్ ఆవరణలో కార్యక్రమానికి పెద్దఎత్తున ఆంజనేయ స్వామి మాలధారులు హాజరయ్యారు. హనుమాన్ దీక్ష పీఠాధిపతులు కేతావత్ జయరాం గురు స్వామి సమక్షంలో, ప్రముఖ వైద్యులు భరత్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి పడి పూజ, కలశపూజలు, మెట్లపూజ, పూర్ణాహుతి జరిపించారు. ఉమ్మడి జిల్లా నుంచి హనుమాన్ భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ

వనపర్తి టౌన్, నవంబర్ 17 : మండలంలోని చిమనగుంటపల్లిలో ఆదివారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గురుస్వాములు ముత్తుకృష్ణ, నరేందర్ తెలిపారు. స్వామివారి ఊరేగింపు, అభిషేకం, అష్టోత్తరం పూజలు చేశారు. పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన రాఘవేంద్రరావును వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచారం సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోపిశర్మ, ఆదినారాయణ, కృష్ణసాగర్, వెంకన్న, నగేశ్, బుచ్చిరెడ్డి, ఆనంద్, రాఘవేంద్ర ఉన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

గట్టు, నవంబర్ 17 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు అన్నారు. మండలంలోని తారాపురంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసంలో ఆలయాల్లో ప్రతిఒక్కరూ దీపారాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేశ్, భాస్కరాచారి, వీరేశ్, విజయ్, దేవేంద్ర, శారద, భారతి, అక్షయ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవి సమ్మేళనం

కవులను సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్

గద్వాల టౌన్, నవంబర్ 17 : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నీలి శ్రీనివాసులు, రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి రామ్మోహనరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలం మారుతున్నా గ్రంథాలయాలకు ఆదరణ తగ్గడం లేదన్నారు. గ్రంథాలయాల్లో చదువు కొని ఎందరో ఉన్నత శిఖరాలను చేరుకున్నారని చెప్పారు. అనంతరం కవులను ఘనంగా సన్మానించారు. అలాగే నాగేశ్వరరావు రచించిన సత్యనారాయణ వ్రత పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా అధికారి రామాంజనేయులు, పవన్‌కుమార్, రాజేశ్, మనోజ్‌కోత్రే తదితరులున్నారు.

కుక్కల దాడిలో 30 గొర్రెపిల్లలు మృతి

మానవపాడు, నవంబర్17 : కుక్కల దాడిలో 30 గొర్రెపిల్లలు మృతిచెందిన ఘటన ఆదివారం జల్లాపురం గ్రామంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన గొల్ల రాముడుకు 1500 గొర్రెలు ఉన్నాయి. ఈ గొర్రెలను జల్లాపురం గ్రామ శివారులోని పొలంలో మందగా నిలిపాడు. గొర్రె పిల్లలను వలలో వేసి భద్ర పర్చాడు. వీటి మేత కోసం కాపరి మరో పొలం వద్దకు వెళ్లగా వలలోకి కుక్కలు చొరపడి గొర్రె పిల్లలపై దాడి చేశాయి. ఈ దాడిలో 30 గొర్రె పిల్లలు మృతి చెందాయి. రూ.లక్షా 50 వేల వరకు నష్ట వాటిల్లిందని యజమాని రాముడు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రమాదపుటంచున ప్రయాణం

ఉండవెల్లి రహదారిపై శిథిలావస్థకు చేరిన కల్వర్టు

గుంతలమయంగా రహదారి

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 17 : ఆదమరిచి ప్రయాణం చేశారా అంతే సంగతులు అనే ధోరణిలో ఉన్నాయి మండల కేంద్రంలోని రహదారులు. జాతీయ రహదారికి అతిసమీపంలో ఉన్న ఉండవెల్లి మండల కేంద్రానికి వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నిత్యం ప్రయాణాలు చేసే పరిస్థితి ఏర్పడింది. రహదారి మొత్తం గుంతలమయంగా మారడంతో ప్రజలు అవస్థలు పడుతన్నారు. రహదారిపై ప్రధానంగా కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలి పోతుదోనని ప్రజలు భయంతో ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు, రహదారి నిర్మించాలని కోరుతున్నారు.

గుంతలమయంగా బీటీ రోడ్డు


గుంతలమయంగా మారిన పొల్కెపహాడ్ బీటీ రోడ్డు

గోపాల్‌పేట, నవంబర్ 17 : మండల కేంద్రం నుంచి పొల్కెపహాడ్ మీదుగా తూడుకుర్తి వెళ్లే బీటీ రోడ్డు చాలాకాలంగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొట్టు కొని ప్రయాణిస్తున్నారు. గుంతలమయంగా మారిన రోడ్డుపై ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుం దోనన్న భయంతో ఉన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టి, రవాణా సదుపాయం మెరుగుపరచి, ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.